
ప్రజాశక్తి

www.prajasakti.com

గురువారం 9ఫిబ్రవరి 2023





కాలువలో పడి బాలుడు మృతి

ప్రజాశక్తి-పొదలకూరు: పంచాయతీ పరిధిలోని చిట్టేపల్లి వద్ద పంట కాలువలో పడి నాలుగేళ్ల బాలుడు మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. సిఐ సంగమేశ్వర రావు, ఎస్ఐ కరిముల్లాల వివరాల మేరకు.. తూర్పుగోదావరి జిల్లా, గంగవరం మండలం, రాజారాం గ్రామానికి చెందిన కొంతమంది జామాయిల్ కర్ర కొట్టే పని నిమిత్తం చిట్టేపల్లి వద్దకు గత నెలలో పనిలో చేరారు. ఈ నేపథ్యంలో కతసం పార్వతి-రాంబాబు దొర కుమారుడు కౌశిక్ దొర (4 సం) తోటలో ఆడుకుంటూ పక్కన ఉన్న పంట కాలువలో ప్రమాదవశాత్తు పడిపోయాడు. ఆలస్యంగా గమనించిన



తల్లిదండ్రులు బాలుడి కోసం గాలించగా పంటకాలువలో శవమై కనిపించాడు. పొదలకూరు ప్రభుత్వ ఆసుపత్రి కు తీసుకురాగా అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. బాలుడి తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు.

వైసిపి, పోలీసుల కర్ర పెత్తనం..!

- దగదర్తిలో అరాచక పాలన
- దళితులను భయపెడుతోన్న వైనం
- చోద్యం చూస్తున్న అధికారులు

రాజ్యంగం దళితులకు కల్పించిన కనీస హక్కులు ఇక్కడ కాలరా స్తున్నారు...పోరాడి సాధించుకున్న చట్టాలు ఇక్కడ కళు మూసు కుంటున్నాయి. పెత్తందార్లు, అధికారపార్టీ నేతల అడుగులకు మడుగులొత్తుతున్నారు. దళితులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు అధికార పార్టీ నేతలకు రక్షణ కల్పిస్తున్నారు.. న్యాయమైన చట్టాలు అమలు చేయకపోగ, నిబంధనలున్న చట్టాలను చూపించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.కొద్ది రోజులుగా దగదర్తి మండలంలో దళితులు బిక్కు బిక్కుమంటు జీవిస్తున్నారు. పెత్తందార్లు, అధికారపార్టీ నేతలు దాడులు చేస్తారు. న్యాయం కోసం పోలీసు స్టేషన్‌కు వెళితే అధికారపార్టీ నేతలు చెప్పిందే న్యాయం, చట్టంగా గుడ్డిగా వ్యవహరిస్తున్నారు. తమ హక్కుల సాధన కోసం బుధవారం దగదర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసుకున్న సదస్సును విజయవంతం కాకుండా అటు వైసిపి నేతలు ప్రయత్నాలు చేశారు. బెదిరింపులకు దిగారు. తాయిలాలు కత్తిరిస్తామని హెచ్చరించారు. జిఒనెంబర్1 చూపించి సదస్సు జరగకుండా పోలీసులు ప్రయత్నాలు చేశారు. అయినప్పటికీ మండలం లోని పలు ప్రాంతాల నుంచి దళితులు హాజరై సదస్సును విజయవంతం చేశారు. కెవిపిఎస్ నేతలు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఇక్కడ దళితులు వివక్షకు గురవు తున్నారు...మాట్లాడితే దాడులు చేస్తున్నారు...పోలీసులు రక్షణ కల్పిస్తారని స్టేషన్‌కు వెళితే అక్కడా అదే పరిస్థితులున్నాయి. కావలి నియోజక వర్గంలో గ్రావెల్, మట్టి, ఇసుక మాఫీయా చెలరేగి పోతుంది.. అరాచకాలు పెరిగి పోతు న్నాయి. ఎస్‌సి, ఎస్‌టిల ఆర్థిక స్థితిగ తులను దెబ్బతీస్తున్నారు. గిరిజనులకు దక్కాల్సిన మత్స్యసంపదను కొల్లగొట్టడానికి రెండు సార్లు ఇక్కడ వైసిపి నేతలు ప్రయత్నాలు చేశారు. హైకోర్టుకు వెళ్లి సాధించుకున్నారు. చిన్న చిన్న విషయాలకు దళితులపై దాడు లకు పాల్పడుతున్నారు. విషయం తెలుసుకున్న సిపిఎం , కెవిపిఎస్ నాయకులతో కలిసి గత నెల 26వ తేది ఈ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. ఎనిమిది దళిత గ్రామాల్లో దళితులను కలిశారు. బాధితుల ఇళ్లకు వెళ్లి ధైర్యం చెప్పారు. జరిగిన సంఘటనలు గురించి తెలుసు కున్నారు. దగదర్తి మండలంలో ఉప్పల పాడులో తలారి రవిని కలి శారు. కౌలు భూమి విషయంలో ఎస్ఐ తనను ఎలా వేధించారో ఆయ నకు వివరించారు. ఉలవపాళ్ల, దళితవాడలో వైసిపి నేత మహేష్ నాయుడు చేతిలో గాయపడ్డ గోచిపాతల తేజను కలిశారు. ఆ రోజు ఏం జరిగింది. ఎంత దౌర్జనంగా దాడిచేశారో వివరాలు అడిగి తెలుసు కున్నారు. తరువాత పోలీసులు వ్యవ హరించి తీరును ఆయనకు వివరిం చారు. మండలంలో గ్రావెల్ మాఫీయా ఆగడాలు అడిగి తెలుసు కున్నారు. చెన్నూరు గ్రామానికి వెళ్లిన సోము మల్లిఖార్జునను పరామర్శించారు. బజార్లో ఉండగా ఎస్ఐ దాడిచేయడం, సెల్‌పోన్ తీసుకోవడం వంటి విష యాలను వివరించారు. దామవరం, ఆనంతవరం, నారాయణ పురం, దామవరం సెంటర్‌లో, తడ కలూరు, చవట పుత్తేడులో జరిగిన సభల్లో పాల్గొ న్నారు. చెన్నూరు, తురిమెర్ల, దగదర్తి, ప్రాంతాల్లో పర్యటిం చారు. మైక్రో ఫైనాన్స్ బాధితులు, ఆయన్ను కలిసి వినతి పత్రం సమర్పించారు. మైక్రో ఫైనాన్స్ ద్వారా రూ.50 వేలు అప్పు తీసుకుంటే దాదాపు రూ.2 లక్షల వరకు వసూళ్ల చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మైక్రో ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులతో ఫోన్లో మాట్లాడారు. దగదర్తి ఎస్ఐ మండలంలో వైసిపి నేతలతో కలిసి దళితుల పట్ల ఆరాచకంగా వ్యవహరి స్తున్నారని ఆయన దృష్టికి తీసుకొ చ్చారు. వైసిపి నేతలు, గ్రావెల్ మాఫియా, ఆగడాలు ఎక్కువ య్యాయని, వీటిని అరి కట్టాలని కోరారు.. ఫిబ్రవరి 8వతేదీ మండలంలోని 32 గ్రామా లతో కలిసి దగదర్తిలో సదస్సు నిర్వహిస్తామని ప్రకటించారు. అందుకు సంబందించి కెవిపిఎస్ నేతలు దగదర్తిలోని జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు ఏర్పాటు చేసుకున్నారు.



సదస్సుకు హాజరైన దళితులు

కెవిపిఎస్, దళితులకు బెదిరింపులు..!

దగదర్తిలో దళితులపై జరుగుతోన్న దాడులను నిరసిస్తూ బుధవారం సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సును భగ్నం చేయడానికి అధికారపార్టీ నేతలు, పోలీసులు విఫలయత్నం చేశారు. కెవిపిఎస్ నేత కర్ర పోలయ్యను పోలీసులు బెదిరిం చారు. జిఒ నెంబర్ 1 ఉన్నందున సద స్సు నిర్వహించకూడదని ఆయ నకు చెప్పారు,. తాము రూమ్‌లోనే సదస్సు నిర్వహిస్తున్నామని జిఒ వర్తించదని చెప్పి మంగళవారం రాత్రి ఇంటికి వెళ్లకుండా బయటే తిరిగారు. వైసిపి నేతలు, ఎంఎల్‌ఎలు ఈ సదస్సు జరగకుండా చేయడానికి చాలా ప్రయత్నాలు చేసినట్లు తెలిసింది. దళితులను వెళ్లనీయకుండా అన్ని గ్రామాల్లో వైసిపి ప్రభుత్వం చేపట్టిన దళితుల సంక్షేమం గురించి ర్యాలీ ఉందంటూ మభ్యపెట్టారు. అలాగే ఎవరైనా సదస్సుకు వెళితే ప్రభుత్వం నుంచి వచ్చే తాయిలాలు రాకు ండా చేస్తామని బెదిరింపులకు దిగినట్లు సమాచారం. దీంతో కొందరిని నివారించారు. పోలీసులు రెండు జీపుల్లో సదస్సు జరిగే ప్రాం తాల్లో పహారా కాచారు. వైసిపి , పోలీసుల నిర్బంధాలను ఛేదించుకొని మండలంలోని దళితులు ఈ సదస్సుకు హాజరయ్యారు. అన్ని గ్రామాల నుంచి యువకులు వచ్చారు. కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎ. మాల్యాద్రి, ప్రజా సంఘాల నాయకులు మూలం రమేష్, జొన్నలగడ్డ వెంకమరాజు, ఆలూరు తిరుపాలు, ఇతర ప్రజా సంఘాల నాయకులు దళితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎవరు బెదిరింపులు చేసినా భయపడేది లేదంటూ హెచ్చరించారు. జిల్లాలో దళితులు పోలీసు, రెవెన్యూ ఉన్నతాధి కారులుగా ఉన్నప్పటికీ ఈ మండలంలో దళితులను న్యాయం జరగడం లేదన్నారు. దీనిని రాష్ట్ర స్థాయికి తీసుకెళతామని చెప్పారు. పోలీసులు చట్టం ప్రకారం, రాజకీయ నేతలు రాజ్యాంగం ప్రకారం నడుచు కోవాల్సి ఉండగా, దళితులను బెది రిస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఈ మండలంలోని దళితులు మాత్రం బిక్కుబిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు. అధికారపార్టీ నేతలు ఎప్పుడు, ఎక్కడ డాడి చేస్తారు. పోలీసు స్టేషన్‌కు వెళితే ఏం న్యాయం జరుగుతుందా అనే చర్చ, రచ్చగా మారుతోంది. ఉన్నతాధికారులు, ఎస్‌సి, ఎస్‌టి కమిషన్లు ఏం చేసు న్నాయనే ప్రశ్న వస్తుంది. ఐక్యంగా ఉద్యమించడానికి ఇక్కడ దళితులు సిద్ధమవుతున్నారు.



మాట్లాడుతున్న లంకా రామశివారెడ్డి

. నేనే ఫోన్ రికార్డు చేశా..!
ఈ పరిస్థితులకు కారణం లంకా రామశివారెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : " నేను కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కాలేజీ రోజుల నుంచి స్నేహితులం. అనేక విషయాలు మాట్లాడుకుంటాం. ఇటీవల ఓ రోజు అలా మాట్లాడుకున్నాం. అది నేను రికార్డు చేశా. అది మరో స్నేహితుడికి పంపాను " అని కోటం రెడ్డి శ్రీధర్‌రెడ్డి స్నేహితుడు లంకా రామశివారెడ్డి తెలిపారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేశారని, ఆ రోజు తనతో ఫోన్‌లో మాట్లాడిన దానిలో ఓ కాంట్రాక్టర్ విషయం చెప్పారని, దానిని రికార్డు చేశానని, అది ఆ కాంట్రాక్టర్‌కు పంపానని తెలిపారు. ఆ రికార్డు అంతపెద్ద సమస్యగా మారి, రాష్ట్ర ప్రభుత్వమే సమాధానం చెప్పుకునే స్థితికి వచ్చిందన్నారు. అందుకే నేను మీడియా ముందుకు వచ్చి విషయం చెబుతున్నానన్నారు. నన్ను ఎవరు బెదిరిం చలేదన్నారు. అనంతరం మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా వెళ్లిపో యారు. ట్యాపింగ్ కాదని, రికార్డు మాత్రమేనని చెబుతున్న శివారెడ్డి అది ఎవరికి పంపారో చెప్పడానికి ముందుకు రాలేదు. ఇంటిలిజెన్స్ అదికారి సీతారామాంజనేయులు స్వయంగా ఫోన్ చేశారని ఎంఎల్‌ఎ పదే పదే చెబుతున్నారు. అది ఆయనకు ఎలా వెళ్లిందో మాత్రం చెప్పలేదు. అప్పుడు ఎంఎల్‌ఎ చెప్పినవి అబద్దాలుగా చెప్పే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం తనవద్ద రికార్డు లేదని చెబుతున్నారు.

తడి, పొడి చెత్తను విడిగా అందించండి

ప్రజాశక్తి-నెల్లూరు

పరిశుభ్రమైన పరిసరాలతో స్వచ్ఛ నెల్లూరు సాధనకై నగర ప్రజలంతా సహకరించాలని, వ్యర్థాల సేకరణ వాహనాలకు తడి, పొడి చెత్తలను విడిగా అందించాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 54వ డివిజన్ వెంకటేశ్వరపురం, జనార్ధన్ రెడ్డి కాలనీ ప్రాంతంలో అధికారులతో కలిసి కమిషనర్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రజలతో కమిషనర్ ప్రత్యక్షంగా మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసు కున్నారు.

భయం వద్దు..అండగా నేనుంటా..!

రూరల్ ప్రజాప్రతినిధులకు ఆదాల భరోసా

ప్రజాశక్తి-నెల్లూరు

రూరల్ నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, ప్రజాప్రతినిధులందరికీ తాను అండగా నిలుస్తానని నెల్లూరు ఎంపి, రూరల్ నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నెల్లూరు నగరంలోని ఆదాల ప్రభాకర్‌రెడ్డి నివాసంలో రూరల్ నియోజకవర్గ ఎంపిటిసిలు, సర్పంచులు, సొసైటీ చైర్మన్‌లతో సమావేశం నిర్వహించారు. రూరల్ నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులకు అండగా నిలిచి ప్రజాసమస్యల పరిష్కారానికి, ఆయా ప్రాంతాల అభివద్ధికి కషి చేస్తామని హామీ ఇచ్చారు. రూరల్ నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జిగా బాధ్యతలు స్వీకరించి నగరానికి వచ్చిన తనకు ఇంతమంది ప్రజా ప్రతినిధులు మద్దతు తెలిపేందుకు వచ్చినందుకు సంతోషాన్ని ప్రకటించారు. రూరల్ నియోజకవర్గం తనకు కొత్త కాదని, ఐదేళ్లపాటు రూరల్ నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన, చేపట్టిన కొన్ని ముఖ్యమైన అభివద్ధి పనులను ఈ సందర్భంగా గుర్తు చేశారు. రూరల్ నియోజకవర్గంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, డిసిసిబి మాజీ ఛైర్మెన్ ఆనం విజయకుమార్ రెడ్డిల మద్దతు కూడా మనకు ఉందన్నారు. ఎంపి నిధులతో పాటు జెడ్‌పి నిధులను తెచ్చి రూరల్ నియోజకవర్గం అభివద్ధికి కషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. త్వరలో రూరల్ నియోజకవర్గంలో తాను పర్యటిస్తానని, ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్‌పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, డిసిసిబి మాజీ ఛైర్మెన్ ఆనం విజయకుమార్ రెడ్డిలు మాట్లాడారు. విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, రూరల్ నియోజకవర్గ ఎంపిటిసిలు, సర్పంచులు, సొసైటీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్య, అల్లా భక్షు, నరసింహారావు, ఏసు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి

“మేకపాటి”కి గుండెపోటు..!

చెన్నయ్‌కు తరలింపు ఇన్‌ఛార్జ్‌ను మార్పు చేసిన కొద్దిసేపటికే

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లా ఉదయగిరి ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి గుండెపోటు వచ్చింది. మంగళవారం ఆత్మకూరులోని తన నివాసంలో ఉండగా ఆయనకు స్వల్ప గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆయనను ఆత్మకూరులోని సుధాకర్‌రెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం నెల్లూరులోని అపోలో ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం చెన్నయ్‌కు తరలించారు.ఉదయగిరి వైసిపి ఇన్‌ఛార్జ్‌గా మాజీ డిసిసిబి ఛైర్మన్ మెట్టుకూరు ధనంజయరెడ్డిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ప్రకటించారు. ఇప్పటికే అక్కడ ఉన్న కొడవలూరు ధనంజయరెడ్డి ఎంఎల్‌ఎకు వ్యతిరేకంగా పనిచేస్తు న్నారని ఇటీవల ముఖ్యమంత్రికి చంద్రశేఖర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి కొత్త ఇన్‌ఛార్జ్‌ని నియమించారు. ఆయనే 2024 అభ్యర్థి కూడా అంటూ ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో చంద్రశేఖర్‌రెడ్డికి గుండెపోటు రావడంతో అనేక రకాల చర్చలు సాగుతున్నాయి



దళితుల అభివృద్ధికి గండి

ప్రజాశక్తి-కందుకూరు:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎమ్మార్పీఎస్ బెదిరింపులకు లొంగిపోయి ఎస్సీ వర్గీకరణ చేయడానికి ప్రయత్నిస్తే తగిన బుద్ధి చెబుతామని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య హెచ్చరించారు. మాల మహానాడు విస్తరణలో భాగంగా బుధవారం పట్టణంలోని ఆదిత్య ఫంక్షన్ హాల్లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పేరుతో ఎమ్మార్పీఎస్ సంవత్సరాల తరబడి ఉద్యమం చేయడం, దళితుల్లో చీలికలు ఏర్పడడం దీనిని ఆసరా చేసుకొని పాలకపక్షాలు దళితుల అభివద్ధికి గండి కొట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. దీన్ని మాల మహానాడు ఇంకా ఏమాత్రమూ సహించబోదని తెలిపారు. ఎస్సీలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి రామాయపట్నం పోర్ట్ దగ్గర రెండు ఎకరాలు ప్రభుత్వ భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చెన్నయ్యతో పాటు మాల ఉద్యోగుల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి పాలేటి కోటేశ్వరరావు, విశ్రాంత హాస్టల్ వార్డెన్ బి. వెంకటేశ్వర్లు ప్రసంగించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పి. బాలకోటయ్య, పంది కోటేశ్వరరావు, గంగోలు మాల్యాద్రి, బాజీ వలి, లింగా బత్తిన మాల్యాద్రి, శ్రీనగర్ జి. సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



విదేశీ విద్యా పథకంలో మోసం

ప్రజాశక్తి-కందుకూరు:విదేశీ విద్యా పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు వర్గాలకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మోసానికి నిరసన వ్యక్తం చేస్తూ బుధవారం కందుకూరు పట్టణ టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో నిరసన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి, తహశీల్దార్ సీతారామయ్యకు వినతి పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర కమిటీ నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధు, షేక్ రఫీ, కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ కమిటీ నాయకులు బత్తిన ఆదెమ్మ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వలేటివారిపాలెం:విదేశీ విద్యా పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు వర్గాలకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మోసానికి నిరసన వ్యక్తం చేస్తూ బుధవారం మండల టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ సుందరమ్మకు వినతిపత్రం సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, మండల తెలుగు యువత అధ్యక్షులు బద్దిపూడి శిఖామణి, నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి దార్ల సుబ్బారావు, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి, కామినేని అశోక్, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు జడ రవీంద్ర, తెలుగు యువత కార్యదర్శి లింగాబత్తిన బాబూరావు, సాదు చెన్నకేశవులు, కామినేని అనిల్, అత్యాల ఏసోబు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి -కందుకూరు:మండలంలోని జిమేకపాడు ఆదర్శ పాఠశాల విద్యార్థి బి.అనోక్ జేఇఇ మెయిన్స్ 2023లో అద్భుత ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణ రంగారావు తెలిపారు. 2023 జేఇఇ మెయిన్స్‌లో పాఠశాల విద్యార్థి బి.అనోక్ 61.037 పర్సంటేజ్ సాధించాడని తెలిపారు. జాతీయస్థాయి పరీక్షల్లో తమ విద్యార్థులు అధిక మార్కులు సాధించడం ఎంతో అభినందనీయం అన్నారు. గతేడాది మెయిన్స్ పరీక్షలో తమ పాఠశాల విద్యార్థులు ముగ్గురు అద్భుత ప్రతిభ కనబరిచారని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం జరగబోయే సెక్షన్2 లో కూడా తమ విద్యార్థులు క్వాలిఫై అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అధిక పర్సంటేజ్ సాధించిన విద్యార్థిని ప్రిన్సిపాల్ స్వర్ణ రంగారావుతో పాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

31గ్రామాలలో విద్యుత్ తనిఖీలు

ప్రజాశక్తి-కందుకూరు:మండల పరిధిలోని 31 గ్రామాల్లో విద్యుత్ శాఖ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. కందుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అత్తంటి వీరయ్య, విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 32 టీములుగా ఏర్పడి 2668 విద్యుత్ సర్వీసులను తనిఖీ చేయడం జరిగింది. మీటర్ లేకుండా విద్యుత్తు వాడుతున్న వారి పై ఆరు కేసులు, ఇంటి మీటర్ తీసుకొని వ్యాపారానికి వాడుకుంటున్న వారిపై నాలుగు కేసులు, అదనపులోడు వాడుతున్న వారి పై 56 కేసులు మొత్తం 66 కేసులు నమోదు చేసి రెండు లక్షల ఐదు వేల రూపాయలు అపరాధ రుసుము వసూలు చేశారు.తనిఖీలలో అధికారులు పాల్గొన్నారు.

టిఆర్ఆర్ కళాశాలలో 27వ వార్షికోత్సవం

ప్రజాశక్తి -కందుకూరు:టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 27వ వార్షికోత్సవం, వీడ్కోలు సభలు బుధవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్మీడియట్ వత్తి విద్యాధికారి కే మధుబాబు పాల్గొన్నారు. మధుబాబు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ఫోన్ వాడకం తగ్గించి చదువుపై దృష్టి పెట్టాలన్నారు. సెల్ ఫోన్ వాడటం వలన మానసిక ఒత్తిడికి లోనయి జీవితాలు నాశనం చేసుకుంటారని తెలిపారు. పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు పొందాలంటే ఈ రెండు నెలలు సెల్ ఫోను పక్కన పెట్టాలని తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ కదిరి నాగేశ్వరరావు అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో సింగరాయకొండ, కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ రమణారెడ్డి, ఐ వెంకటేశ్వరరావు, జెడ్పీహెచ్ఎస్ ప్రధానో పాధ్యాయులు డి అనురాధ, జి మాల్యాద్రి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వివిధ సబ్జెక్టులలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులకు బహు మతి ప్రదానం చేశారు.



మాట్లాడుతున్న డివిఇఒ కె,.మధుబాబు

విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కందుకూరు:కందుకూరు పట్టణం ప్రజా సంఘాల కార్యాలయంలో విఆర్ఎల మండల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి జీ రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో నెల్లూరు జిల్లా విఆర్ఎ సంఘ నాయకులు పెంచల నరసయ్య పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ విఆర్ఎల సమస్యల పరిష్కారం కోసం కార్యక్రమం జరుగుతుందని నియోజకవర్గంలో ఉన్న విఆర్ఎలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని వీఆర్ఏలకు ఫేస్ యాప్ అటెండెన్స్, బయోమెట్రిక్ విధానాల నుండి మినహాయింపు ఇవ్వాలని. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని. రికవరీ చేసిన డి ఏను తిరిగి చెల్లించాలన్నారు. అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని. నామినేలను వీఆర్ఏలుగా గుర్తించాలని. అదనపు విధులు నుండి మినహాయించాలని, పై సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న జిల్లా కార్యక్రమంలో ఆందరూ పాల్గొనాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎస్‌కె సల్మా, మండలం నాయకులు జె రాములు, పి సురేష్, ఎస్ కే కాలే షా, దండే కోదండో, సిఐటియు జిల్లా నాయకులు ఎస్‌ఏ గౌస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పెంచల నరసయ్య

సేవలు సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి -గుడ్లూరు :మండలంలోని బసిరెడ్డి పాలెం నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని రైతు భరోసా కేంద్రాన్ని ఎంపీపీ పులి రమేష్, సర్పంచ్ డేవిడ్ ఆధ్వర్య ంలో బుధవారం లాంచనంగా ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సచి వాల యంలో సేవలు వినియోగదారులు సమస్యలపై ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సచివాలయ భవనాన్ని రూ.40 లక్షలు, రైతు భరోసా కేంద్రాన్ని రూ.28 లక్షలు మొత్తం రూ.68 లక్షలతో నిర్మాణ పనులు పూర్తికాబడినట్లు అధికారులు తెలిపారు.

ఇళ్ల నిర్మాణ పనులు తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు:కందుకూరు పురపాలక సంఘ పరిధిలో ఉన్న దుబాగుంట, వరాల సాయి నగర్, మహ దేవపురం లేఅవుట్ లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను సబ్ కలెక్టర్ శోభికా బుధవారం తనిఖీ చేయడం జరిగింది. ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయమని, ఇళ్ల నిర్మాణం త్వరిత గతిన పూర్తి అయ్యేలా చూడమని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో మునిసిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, కందుకూరు తహశీల్దార్ డి సీతారామయ్య, హౌసింగ్ ఇఇ, హౌసింగ్ ఎఇ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ వివేకా డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు:ఆక్స్‌ఫర్డ్ శ్రీ వివేకా డిగ్రీ కళాశాలలో బుధవారం ఫేర్వెల్ ఫంక్షన్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రుల పట్ల అంకితభావంతో ఉండాలని చెప్పారు. ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్యను అభ్యసించుకొని ఉన్నత శిఖ రాలను అధిరోహించాలని కోరారు. ఈ సంద ర్భంగా విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాంస్కతిక కార్యక్ర మాలు అలరించాయి. ఈ కార్యక్రమాల్లో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ బాల భాస్కర్, బెజవాడ నరేంద్ర, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అబ్బూరి వెంకటే శ్వర్లు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-పొదలకూరు:స్థానిక నరసారెడ్డి కాలనీలోని వద్ధాశ్రమంలో వద్ధులకు బుధవారం అన్నదానం చేశారు. పొదలకూరు సొసైటీ అధ్యక్షులు గోగిరెడ్డి గోపాల్ రెడ్డి తన సతీమణి ప్రభావతమ్మ మూడవ వర్ధంతి సందర్భంగా ఈ అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పేదలైన వద్ధులు ఒక పూట అయినా సంతోషంగా మంచి భోజనం చేయాలనే ఉద్దేశంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమ ంలో మండల వైకాపా నాయకులు మూలి సతీష్ కుమార్ రెడ్డి, ఎం రవికుమార్, కుంకు సురేష్ నాయుడు పాల్గొన్నారు.



ఫోన్ ట్యాపింగ్ పై కేంద్రానికి ఫిర్యాదు

-ప్రజాసమస్యల పరిష్కారానికి పోరుబాట

ప్రజాశక్తి-నెల్లూరు

తన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై దర్యాప్తు చేయాలంటూ కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేశానని, ఈ మేరకు కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షాకు లేఖ రాసినట్లు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు నగరంలోని రూరల్ ఎంఎల్‌ఎ తన క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని కేంద్ర హోంశాఖ దృష్టికి తీసుకెళ్తానని, ఆ శాఖ నుంచి అపాయింట్‌మెంట్ లభిస్తే నేరుగా వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఆరోపిస్తుంటే అందుకు స్పందించి విచారణ చేపట్టకుండా ప్రజలను పక్కదారి పట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దూషించడం, కొందరు ఎంఎల్‌ఎలు, మంత్రులు, మాజీ మంత్రులు శాపనార్థాలు పెట్టడం మంచిది కాదన్నారు. ఫోన్ ట్యాపింగ్ జరగకపోతే రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కేంద్రానికి దర్యాప్తు చేయాలని, లేఖ రాయలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నా, అధికార పక్షంలో ఉన్నారూరల్ ప్రాంత ప్రజాసమస్యలు పరిష్కారానికి తనదైన శైలిలో పోరాటం చేశానని, సమస్యలను నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని సంతకాలు సైతం చేశారన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు డికేడబ్ల్యూ నుంచి పొదలకూరు రోడ్డులో వేసిన రోడ్డు ఓవైపు వేసి రెండవ వైపు వేయకపోవడం వల్ల ప్రస్తుతం ఈ ప్రాంతంలో అనేక రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయన్నారు. మూడు నియోజకవర్గాలను కలిపే రహదారికి సంబంధించి పొట్టేపాళెం ప్రాంతంలోని కలుజు వద్ద ప్రతినిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, సిఎం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మించేందుకు అవసరమైన రూ.28 కోట్లు నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారని, అయితే ఇప్పటి వరకు ఈ పనులు చేసేందుకు ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించక పోవడం శోచనీయమన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

17 నుంచి ప్రజా సమస్యలపై పోరాటాలు

రూరల్ నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై ఇకపై పోరాటాలు చేయనున్నట్లు ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేశారు. బారాషహీద్ దర్గా అభివద్ధి పనులు, మైనార్టీ గురుకుల పాఠశాల నిర్మాణం పూర్తి కోసం ఈనెల 17వ తేదీనా ముస్లింలతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేయనున్నట్లు తెలిపారు. 25వ తేదీన పొట్టేపాళెం కలుజు ప్రాంతంలో వంతెన, రహదారుల నిర్మాణాల కోసం ప్రజలతో కలిసి రోడ్లు, భవనాల శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.


డాక్టర్ జాకీర్ హుస్సేన్ కృషి ఎనలేనిది

ప్రజాశక్తి-నెల్లూరు

స్వాతంత్ర్య పోరాట సమరయోధులు, భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ 126వ జయంతి సందర్భంగా ఆవాజ్ జిల్లా కమిటీ నాయకుల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ అజీజ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోరాడిన మహోన్నత వ్యక్తి డాక్టర్ జాకీర్ హుస్సేన్ అన్నారు. అటువంటి వ్యక్తి గురించి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

విస్మరించడం శోచనీయం

ఈరోజు భారతరత్న ,మాజీ రాష్ట్రపతి అయిన డాక్టర్ జాకీర్ హుస్సేన్ జయంతి సందర్భంగా నగరంలో వెంకటేశ్వర పురం వద్ద ఉన్న విగ్రహానికి జిల్లా అధికారులకు, నగర అధికారులకు గాని నివాళులు అర్పించే సమయం కూడా లేదని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాన్ని శుభ్రపరిచే అనంతరం పూలమాలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, షేక్ చాన్ బాషా నగర అధ్యక్ష, కోవూరు మండలం అధ్యక్షుడు షేక్ చాన్ బాషా, కార్యదర్శులు షేక్ ఫయాజ్, షేక్ రియాజ్ నగర కమిటీ సభ్యులు ఉస్మాన్, సాజిద్,అమాన్, కరిముల్లా డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బిపి నరసింహా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆవాజ్ జిల్లా కార్యదర్శి రషీద్

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి



ప్రజాశక్తి-బిట్రగుంట : కరెన్సీ నోట్లపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఫొటో ముద్రించేలా పార్లమెంట్లో బిల్లు పెట్టాలని డాక్టర్ జేరిపోతుల పరశురామ్ పేర్కొన్నారు. విశాఖపట్నంలో ప్రారంభమైన గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రజాపోరు యాత్ర బుధవారం బోగోలు మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం దగ్గర చేరుకుంది. మండల కేంద్రంలో పాలు కూడళ్లలో రథయాత్ర ర్యాలీ నిర్వహించి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేశారు. అనంతరం పరశురామ్ మాట్లాడుతూ మొదటి ప్రపంచ యుద్ధం వల్ల రూపాయి విలువ పడిపోయిందని, ఆర్థిక సంక్షోభం వచ్చి బ్యాంకులన్నీ దివాలా తీశాయి. ఈ నష్టాన్ని పూరించడానికి బ్రిటీష్ ప్రభుత్వం 1921లో ఇంపీరియల్ బ్యాంకు ఏర్పాటు చేసిందని, కానీ విధులు నిర్వహించడంలోనే విఫలమైందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఈ డిమాండ్ సాధన కోసం పాదయాత్ర ప్రజా చైతన్య రథయాత్ర జ్ఞాన యుద్ధయాత్ర ఢిల్లీలో మహాధర్నా నిర్వహించడం వల్ల ఇప్పటికీ 8 మంది ఎంపిలు పార్లమెంట్లో మాట్లాడినట్లు తెలిపారు. మిగతా ఎంపిలు మాట్లాడి పార్లమెంట్లో బిల్లు పెట్టాలని లక్ష్యంతో ఇప్పుడు ప్రజాపోరు యాత్ర నిర్వహిస్తున్నమన్నారు. ప్రతి ఒక్కరూ పాల్గొని తమ సంపూర్ణ మద్దతునిచ్చి ఈ లక్ష్యసాధనలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కె.చంద్రశేఖర్, జైభీమ్ సేవాదళం అధ్యక్షులు బత్తుల రవిచంద్ర, బత్తుల కృష్ణారావు, మాజీ బిడబ్ల్యుఎ అధ్యక్షుడు కుందుర్తి శ్రీనివాసులు, బత్తుల మల్లికార్జున, ఎస్‌కె నూరుద్దీన్, లేళ్లపల్లి వేణు, తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ ఆధార్ కేంద్రంలో విస్తృత సేవలు

ప్రజాశక్తి-అల్లూరు : మొబైల్ ఆధార్ కేంద్రంలో విస్తృత సేవలు పొందాలని ఎంపిడిఒ శ్రీదేవి వెల్లడించారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 9న బీరంగుంట సచివాలయం, అలాగే 10న బట్రకాగోల్లు సచివాలయంలో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకు ఆధార్ లేని 5నుండి 15 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతిఒక్కరూ కొత్త ఆధార్ కార్డులు పొందాలని తెలియజేశారు.

మొరాయిస్తున్న ఆధార్ కేంద్రాలు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆధార్ అప్‌డేట్ కేంద్రాలలో సేవలు పొందేందుకు ప్రజలు ఆయా కేంద్రాలకు వెళ్లగా నిత్యం మొరాయిస్తూ ఉండడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం అల్లూరు నగర పంచాయతీ కార్యాలయం ఏర్పాటుచేసిన ఆధార్ సెంటర్ అక్కరకు రాకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆధార్‌కార్డుల్లో ఉన్న తప్పులను సరిచేసుకునేందుకు ఉచిత సేవలు పొందాలని వస్తే ఇలా జరిగిందని వ్యాఖ్యానించారు. పోస్టల్, తదితర ఆధార్ సెంటర్‌లో ఈ సేవలు ఉన్న చిన్న తప్పిదాలకు వందల్లో చెల్లించాల్సి వస్తుందని విచారం వ్యక్తపరిచారు.

ధర్మకర్తల నియామకంపై హర్షం

ప్రజాశక్తి-కావలి : నాయీ బ్రాహ్మణులకు దేవాలయ పాలక మండలిలో ధర్మకర్తలుగా స్థానం కల్పించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడంపై నాయీ బ్రాహ్మణ నాయకులు హర్షం వ్యక్తం చేసారు. స్థానిక వైసిపి కార్యాలయంలో బుధవారం వారు వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో నాయకులు తాళ్లపాలెం సత్యనారాయణ, ఎ.పి. నాయీ బ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కలువకూరు ధనమ్మ, ఆమె భర్త శ్రీనివాసులు మాట్లాడారు. వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, గుడ్లూరు మాల్యాద్రి, ఏగూరు చిన్నపుల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

ప్రవేశరుసుం లేకుండా ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-కావలి : ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి వారి ఆధ్వర్యంలో విక్రమ సింహపురి యూనివర్సిటీ పీజీ సెంటర్ కావలిలో "రూఫ్ టాప్ సోలార్ గ్రిడ్ ఇంజనీర్ కోర్స్" ఎటువంటి ప్రవేశ రుసుము లేకుండా ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ చిలుమూరు శ్రీనివాసరావు ప్రకటనలో పేర్కొన్నారు. శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా తరగతులు 13వ తేదీ నుండి ప్రారంభమవుతాయన్నారు. స్కిల్‌హబ్ కోఆర్డినేటర్ 6301543185, పీజీ సెంటర్ కోఆర్డినేటర్ 8686969123 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టాలి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : జగనన్న లే అవుట్లను ఆన్‌లైన్‌లో లబ్ధిదారుల వివరాలు, త్వరితగతిన ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టాలని ఆత్మకూరు స్పెషల్ ఆఫీసర్ జిల్లా ప్రజా పరిషత్, జిల్లా పంచాయతీ అధికారి బి.చిరంజీవి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని జరిగిన ఈ-క్రాప్‌ను పరిశీలించారు. మండలంలోని బట్టేపాడు సచివాలయంలో తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

'గీతాంజలి' విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి కోవూరు : జిల్లాలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో విద్యార్థులు విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 1,2,3 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి ఆటల పోటీలలో విజయభేరి మోగించారు. కళాశాల సెక్రెటరీ ఎం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో అకాడమిక్ సంబంధిత ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రత పెంపొందించడానికి క్రీడలు దోహదం చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి సుబ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె సందీప్ కుమార్, కళాశాల కోఆర్డినేటర్ పి.విజయశంకర్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ బి.ఎల్.వి.ఎల్.ఎస్.కుమార్, గీతాంజలి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం మహేంద్రబాబు, ఫిజికల్ డైరెక్టర్ పి.అశోక్ కుమార్, సహాయ పీడీ హరిప్రసాద్ పర్యవేక్షించారు.

బాబునాయుడుకు పురస్కారం

ప్రజాశక్తి-వెంకటాచలం : శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం రీసర్చ్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్, సిడ్డి ఫౌండేషన్ స్యూడిల్ సహకారంతో రెండు రోజులపాటు మల్టీ డిసిప్లినరీ అప్లికేషన్స్‌పై అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో అనేక సాంకేతిక అంశాలపై అనుభవం గల సీనియర్ అధ్యాపకుల ప్రజెంటేషన్లు ఇవ్వడాన్ని పురస్కరించుకుని రీసర్చ్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ సిడ్డి ఫౌండేషన్ సంయుక్తంగా శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ పెనుబల్లి బాబునాయుడుకు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందజేశారు. ఎవిఎస్ డైరెక్టర్ అర్జున్, అవెన్యూస్ స్కూల్ డైరెక్టర్ పెనుబల్లి కృష్ణచైతన్య సోషల్ అవేర్‌నెస్ అవార్డు ప్రదానం చేసినట్లు ప్రిన్సిపాల్ పి.శ్రీహరి బాబు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు డాక్టర్ హర్షవర్ధన్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అవార్డు గ్రహీతకు అభినందనలు తెలిపారు.

రైతులకు పుష్కలంగా నీరు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలోని రైతులకు రెండు పంటలకు కావాల్సిన నీరును పుష్కలంగా అందించాలని కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నూతనంగా ఎన్నికైన కన్వీనర్లకు అభినందన సదస్సును ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, జెడ్‌పిటిసి కీర్తన, మండల అధ్యక్షులు సుజాత, మద్దిబోయిన పద్మమ్మ, మేకల శ్రీనివాసులు, గుడారి శ్రీనివాసులు, నాయక్ రసూల్, సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-జలదంకి : ప్రభుత్వ భూములు పొంది ఉన్న అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పట్టాలు మంజూరు చేస్తామని తహశీల్దార్ పద్మావతి అన్నారు. అనువదం పంచాయతీ పరిధిలో ఉన్న తభూములను పరిశీలించారు. రైతుల పట్టాలు మంజూరు విషయంలో అర్హత కలిగిన సర్వే నెంబర్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీ, సచివాలయం సర్వేయర్, విఆర్ఒ శివకుమార్, విఆర్ఏ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

లౌకిక భారతను కాపాడుకుందాం..

ప్రజాశక్తి-నెల్లూరు : ఈ దేశ విముక్తి కోసం బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడిన నాటి విప్లవ వీరుల స్ఫూర్తితో లౌకిక భారత్‌ను కాపాడుకుందామని పిడిఎస్‌యు జాతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ విద్యార్థులకు పిలుపునిచ్చారు. పిడిఎస్‌యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లౌకిక భారత్ సభ నిర్వహించారు. ఈ సభకు పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు ఎం.సునీల్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.రాజశేఖర్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి లోకేష్, పిడిఎస్‌యు రూరల్ అధ్యక్షుడు షారుక్, రూరల్ కార్యదర్శి ఆశీర్వాద్, ఉపాధ్యక్షులు వినయ్, మనోజ్, గంగి, విష్ణు, సాయిదేవ్ పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని ఇస్కపల్లి పంచాయతీ పరిధి కొత్తపట్నం గ్రామంలో 250 గ్రాముల గంజాయిని పట్టుకున్నామని బుధవారం కోవూరు సెబ్ సిఐ నరహరిరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన లక్ష్మమ్మ(62) అనే మహిళ చిన్న ప్యాకెట్లను కట్టి రూ.100 చొప్పున అమ్ముతుండగా పట్టుకున్నట్లు వివరించారు. గతంలో ఇస్కపల్లిపాలెంలో ప్రధాన కావేరి తాతయ్య అనే వ్యక్తి గంజాయి విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకున్నామన్నారు. అతని కోసం సెర్చ్ చేస్తున్న సమయంలో స్థానికుల సమాచారం మేరకు ఈ మహిళ గంజాయి విక్రయిస్తున్నట్లు తెలుసుకుని పట్టుకున్నామన్నారు. ఈ మేరకు ఆమెపై కేసు నమోదు చేశామన్నారు.

దళితులకు రక్షణగా నిలబడతాం..

ప్రజాశక్తి-దగదర్తి

దళితులపై దాడులు అవగాహన సదస్సులో పలువురు వక్తలు



మాట్లాడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి

దగదర్తి మండలంలో వరుసుగా దళితులపై జరుగుతోన్న దాడులను తిప్పి కొట్టి వారికి రక్షణగా నిలబడుతామని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి అన్నారు. బుధవారం దగదర్తిలో జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో దళితులపై దాడులను అరికట్టాలనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు తమ హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని, రాజ్యాంగం అనేకం కల్పించిందని, దగదర్తి మండలంలో అవేవి అమలు జరగడంలేదన్నారు. వైసిపి నేతలు అరాచక పాలన సాగిస్తున్నారని, అందుకు ఇక్కడ పోలీసులు వంతపాడుతు న్నారని విమర్శించారు. జిల్లాలో పోలీసు, రెవెన్యూలో దళిత అధికారులున్నా ఎక్కడా దళితుల పక్కన నిలబడడం లేదన్నారు. భారత దేశంలోని అనేక రాష్ట్రాల్లో దుర్మార్గం గా దళితులపై దాడులు జరుగుతున్నాయన్నారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు కొనసాగుతున్నాయన్నారు. కర్నూలు, రాజమండ్రి ప్రాంతాల్లో ప్రభుత్వం చేస్తున్న తప్పులు ప్రశ్నిస్తే పోలీసులు అక్రమ కేసులు పెట్టారన్నారు. విశాఖపట్నంలో ఓ సినిమా డైరెక్టర్ ఇంట్లో దళిత యువకుడు పనిచేస్తే శిరోమండలం చేశారన్నారు. బీహార్‌లో దళిత విద్యార్థి టీచర్ తాగే గ్లాస్ ముట్టుకుంటే కొట్టి చంపారన్నారు. ఇక్కడ పెట్రోల్ బంకులో పనిచేసి తేజ యువకుడిని వైసిపి నేత దాడిచేశారని, సిసి కెమెరా లేకపోతే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. మరో యువకుడు కౌలుకు భూమి తీసుకుంటే స్టేషన్‌కు తీసుకెళ్లి విచక్షణ రహితంగా కొట్టారన్నారు.. దగదర్తిలో ఎస్‌ఐకి ఇక్కడ జరుగుతోన్న అక్రమాలు కనిపించలేదన్నారు. ఎఫ్ఐఆర్ లో తప్పుగా నమోదు చేశారన్నారు. దుర్మార్గం గా ఉన్నారన్నారు. ఎస్ఐ, సిఐ, డిఎస్‌పిలకు దళితుల ఇబ్బందులు పట్టడం లేదన్నారు. దళితులంతా ఐక్యంగా ఉండాలని, అంబేద్కర్ చెప్పినట్లు పోరాడు, సమీక్షించు, నినాదంతో ముందుకు పోవాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం తాము అండగా ఉంటామని తెలిపారు. ఈ సదస్సుకు ప్రజా సంఘాల నాయకులు కర్ర పోలయ్య అధ్యక్షత వహించారు. ప్రజా సంఘాల జిల్లా నాయకులు మూలం రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు రఘురామయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరి తిరుపాలు, గిరిజన సంఘం నాయకులు ప్రభాకర్, ఐలు నాయకులు ఎస్. అంకయ్య, జెవివి జిల్లా కార్యదర్శి మాదాల రాము, ప్రజా సంఘాల నాయకులు కట్టా సతీష్, వంటేరు సుధాకర్, గోపసాని రమేష్, చెంచురామయ్య, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. అనంతరం 12 మందితో కెవిపిఎస్ మండల కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా మాదాల విజయ, కార్యదర్శి మందాశీనయ్య, మరో 10 మంది సభ్యులను ఎన్నుకున్నారు.



ఇళ్లు మంజూరు చేయాలని సిపిఎం వినతి

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలో ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలాలు కేటాయించి, ఇళ్లు మంజూరు చేయకపోవడంతో కంపచెట్లు పెరిగి అడవిని తలపిస్తున్నాయని బుధవారం మండలంలో పర్యటనకు వచ్చిన ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మంగళ పుల్లయ్య వినతిపత్రం అందజేశారు. స్థలాల్లో పెరిగిన కంపచెట్లు తొలిగించి నివాసయోగ్యంగా చేయాలని, ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ అనేక మంది అద్దెలు ఇళ్లలో ఉంటూ అద్దెలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని ఇంటి స్థలాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ కాలనీ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు డాక్టర్ సుబ్బారాయుడు, ఉప్పలపాడు మస్తాన్, రాటకొండ పెంచల నాయుడు, వెంకటేష్, రవి పాల్గొన్నారు.

'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని కృష్ణాపురం, బెడుసుపల్లిలో బుధవారం రెండో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం తరపున పథకాల వివరాలను బుక్లెట్ రూపంలో అందజేశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలన్నింటికీ నిర్ణీత గడువులోపు పరిష్కారం చూపుతామని తెలిపారు. గతంలో ప్రతి ఇంటికి వాలంటీర్లు తిరిగి వారి సమస్యలను ఆడిగి తెలుసుకున్నారన్నారు. చిన్నచిన్న సమస్యలు మిగిలి ఉన్నాయని, వాటన్నింటిని నమోదు చేసుకుని పరిష్కరిస్తామని తెలిపారు. రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, మండల సచివాలయాల కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి, బూదవాడ సచివాలయ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, వైసిపి నాయకులు బేరి రామ్మోహన్ రెడ్డి, లక్ష్మీరెడ్డి, సిద్ధారెడ్డి ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పలు శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాంకేతిక విద్యతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం

ప్రజాశక్తి-కావలి

సాంకేతిక విద్యతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సాదించవచ్చని హెచ్.సి.ఎల్ కంపెనీ ప్రతినిధి బితిన్‌కుమార్ తెలిపారు. బుధవారం పట్టణంలోని కో ఆపరేటివ్ కాలనీలోని శ్రీసాయి డిగ్రీ కళాశాలలో స్మార్ట్ బ్రైన్స్ ఇంజినీరింగ్ టెక్నాలజీ ప్రయివేటు లిమిటెడ్ వారి సహకారంతో బహుళజాతి కంపెనీ హెచ్.సి.ఎల్ ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ క్యాంపస్ సెలెక్షన్స్‌లో కళాశాల పూర్వ, ప్రస్తుత విద్యార్థులు సుమారుగా 150 మంది పాల్గొన్నారు. కంపెనీ వారు నిర్వహించిన సెలక్షన్ ప్రాసెస్‌లో 40మంది విద్యార్థులు వ్యక్తిగత మౌఖిక పరీక్షకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 12 మంది విద్యార్థులను ఎంపిక చేశారన్నారు. ఈ క్యాంపస్ సెలక్షన్‌లో ప్రతిభ కనపరిచిన విధ్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ శ్రీ నగళ్ల శ్రీనివాస్‌కిరణ్ అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్, బీబావలి, అధ్యాపకులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో మార్చురీ ఏర్పాటు చేయాలి

- మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించిన సభ్యులు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ఇందుకూరుపేట పిహెచ్‌సి పరిధిలో మార్చురీని ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని సమావేశం దృష్టికి సభ్యులు తీసుకొచ్చారు. ఎంపిపి శంకరయ్య అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటిసిలు, సర్పంచులు తమతమ సమస్యలపై సమావేశం దృష్టికి తెచ్చారు. ఈ ప్రాంతంలో యాక్సిడెంట్లకు ఇతర సంఘటనలతో మృతి చెందిన వారికి నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహణ ఆలస్యం కావడంతో పలు ఇబ్బందులు పడుతున్నారని సకాలంలో వైద్యులు లేకపోవడం సమస్యగా మారుతుందన్నారు. ఈ విషయం దృష్టిలో పెట్టుకొని ఇందుకూరుపేట పిహెచ్‌సి పరిధిలో మార్చురీ ఏర్పాటు చేసి పోస్టుమార్టం ప్రక్రియ ఆలస్యం లేకుండా చూడాలన్నారు. సొసైటీ అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి, రావూరు సర్పంచ్ ఉడతా వెంకటశేషయ్య, దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్లు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఎంపిడిఒ కల్పన, తహశీల్దారు సుబ్బయ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణాలు ఎప్పటికి పూర్తవుతాయి..?

ప్రజాశక్తి-నెల్లూరు



ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన కింద మొత్తం 2,300 కిలోమీటర్ల పొడవుతో 300 గ్రామీణ రహదారులు మంజూరు చేయడం జరిగిందా.. అలా అయితే, జిల్లాల వారీగా వాటి వివరాలు పైన పేర్కొన్న వాటిలో కేవలం 95 గ్రామీణ రహదారులు, 1100 కిలోమీటర్ల నిడివి రహదారి మాత్రమే జూలై, 2022 నాటికి పూర్తయిందన్న విషయం వాస్తవమేనా, ఆలస్యానికి గల కారణాలు, పేర్కొన్న మేరకు రోడ్లు ఎప్పుటికి పూర్తవుతాయో తెలపాలని బుధవారం పార్లమెంట్‌లో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. అందుకుగాను స్పందించిన కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి, రాష్ట్రానికి ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన కింద 3,285 కిలోమీటర్ల లక్ష్యం కేటాయించినట్లు తెలిపారు. దీనికి గానూ 2,314.38 కిలోమీటర్ల మేర 299 రోడ్డు పనులు మంజూరయ్యాయన్నారు.

'ఉపాధి' పనులు పరిశీలన

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండల పరిధిలోని విరువూరు, పాపన్నగారిపల్లిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎపిఒ శ్రీనివాసరావు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఇచ్చిన కొలతల ప్రకారం ఉదయం 6 నుండి 10 వరకు పని చేయాలని ఖచ్చితమైన హాజరు ఉండాలని అలాగే ఉపాధి హామీ పనుల కూలీల సంఖ్య వారికి అందుతున్న సేవలు ఏ విధంగా ఉన్నాయని అంశంపై సామాజిక తనిఖీల్లో భాగంగా ఫీల్డ్‌పై రావడాన్ని తెలిపారు. ఎంపిడిఒ విజయభాస్కరరావు ఆదేశాల మేరకు ఉపాధి పనులను ప్రతిచోట తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ తిమోతి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పిడిఎఫ్ ఎంఎల్‌సిల గెలుపునకు ప్రచారం



మాట్లాడుతున్న టివివి ప్రసాద్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

రాబోవు ఎన్నికల్లో పిడిఎఫ్ ఎంఎల్‌సి ఎన్నికల్లో అభ్యర్థులుగా పోటీ చేస్తున్న పొక్కిరెడ్డి బాబురెడ్డి, మీగడ వెంకటేశ్వర్లురెడ్డిలను కార్మికులు, రైతులు, ఉద్యోగులు అందరూ కలిసికట్టుగా గెలిపించు కోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికల్లో మేధావులను ఎన్నుకోవాల్సిన తరుణంలో పాలక పార్టీలు కోటీశ్వరులను రంగంలోకి దింపి మేధావుల సభలోకి కూడా కాంట్రాక్టర్లను రియల్ ఎస్టేట్‌ర్లను పంపించడం దుర్మార్గమన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగస్తులను, అంగన్‌వాడీ వర్కర్లను దొంగలుగా భావించి ఫేస్ యాప్ తప్పనిసరి చేయడాన్ని ఆయన ఖండించారు. అదేవిధంగా 28న పల్లిపాడులో నూతన సిపిఎం కార్యాలయం ప్రారంభోత్సవానికి అందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. మండల సిపిఎం కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, లీగల్ అడ్వైజర్ శ్యామ్‌రెడ్డి, సిఐటియు మండల అధ్యక్షులు చాన్‌బాషా, సిఐటియు కార్యదర్శి మనోహర్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ఆత్మకూరు పురపాలక పరిధిలోని ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికల్లో పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లు రెడ్డి మద్దతుగా బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాలలో ఆత్మకూరు సిఐటియు, జెవివి నాయకులు ప్రచారం నిర్వహించారు. మీగడ వెంకటేశ్వర రెడ్డికి మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అలాగే ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జి.శివప్రసాద్, జెవివి జిల్లా నాయకులు హరికృష్ణ, సిపిఎం నాయకులు మోహన్‌రెడ్డి, వాగాల శ్రీహరి పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని 25వ వార్డులో 100 అడుగుల రోడ్డు, 2టౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డు, సోమశిల ఆఫీసు ఆపోజిట్, ప్రాంతాలలో సిఐటియు, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం నిర్వహించారు. అనంతరం పిడిఎఫ్ తరపున పట్టభద్రుల ఎంఎల్‌సిగా పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వరరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కలిసి కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, బోగిశెట్టి కిష్టయ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, కె.చెన్నయ్య, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచల నరసింహం, నాయకులు పాశం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గృహ సారథులకు అవగాహన

ప్రజాశక్తి-అనంతసాగరం




మాట్లాడుతున్న విక్రమ్‌రెడ్డి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు విధులు నిర్వహించాలని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన నేషనల్ ఫంక్షన్ హాల్‌లో వైసిపి నియోజకవర్గ పరిశీలకులు సింగసాని గురుమోహన్, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలసి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా నియమితులైన గృహ సారథులు ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు మరింత పారదర్శకంగా అందేలా దోహదపడాలన్నారు. పేదలకు ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి ఎవరూ లేరని, ముఖ్యమంత్రి పాలనను ప్రజలకు మరింత వివరించేలా గృహ సారథులు పనిచేయాలన్నారు. గృహసారథుల బాధ్యతలు, విధులను గురించి వివరించి, వారికి పార్టీ ద్వారా అందచేసే కిట్ గురించి తెలిపారు.

'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-కావలి



కావలిలో...

15వ వార్డు ముసునూరులో బుధవారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలే పాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో "ఇదేమి ఖర్మ రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై అంగళ్ల వద్ద హల్చల్ చేస్తూ.. చిన్నారులకు చాక్లెట్లు పంచుతూ.. టీ తాగుతూ.. ఫ్రైడ్ రైస్ తయారు చేస్తూ.. వార్డులోని సమస్యలపై దృష్టి సారించారు. వార్డులోని బాధిత కుటుంబాలను పరామర్శిస్తూ నేనున్నానంటూ ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, జిల్లా రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యనిర్వాక కార్యదర్శి షేక్ మస్తాన్, ఎస్‌సిసెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్, తెలుగు యువత అధ్యక్షులు పూడిపర్తి మురళి, యూనిట్ ఇన్‌ఛార్జి ఇనగంటి అనిల్, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి పల్లపు పద్మ, వార్డు అధ్యక్షులు వల్లేపు నారాయణ, రావినూతల వెంకటేశ్వర్లు ఉన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని చెలికల సంఘం గిరిజన కాలనీ, కొత్త వెలిచెర్ల గ్రామంలో బుధవారం టిడిపి నాయకులు ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు, మాజీ జెడ్‌పిటిసి బీద గిరిధర్, బండి శ్రీనివాసులు రెడ్డి, అరగల రమణయ్య మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకులు ఆకాశాన్ని అందుతున్నాయన్నారు. ఈ ప్రభుత్వంలో ఏ అభివృద్ధి జరగలేదని ఎద్దేవా చేశారు. బుల్లా కృష్ణారెడ్డి, రామిశెట్టి కృష్ణ చైతన్య, ఆశ్రిత్‌రెడ్డి, వెంకయ్య, రాజశేఖర్‌బాబు తదితరులున్నారు.

పాఠశాలలో ఎంఇఒ తనిఖీ

ప్రజాశక్తి-ఉదయగిరి : దుర్గంపల్లి ఎంపిపిఎస్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న ఎఫ్ఎ-3, క్లాస్ రూమ్ బేసిడ్ అసెస్మెంట్-2 పరీక్షలను ఎంఇఒ షేక్ మస్తాన్‌వలీ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశాలలో నిర్వహిస్తున్న ఎఫ్ఎ-3, క్లాస్‌రూమ్ బేసిడ్ అసెస్మెంట్-2 జరుగుతున్న విధానాన్ని పరిశీలించామని అలాగే ఒఎంఆర్ ఆన్సర్ షీట్‌ను విద్యార్థులతో పూర్తి చేయించాలని ఎవరైనా పూర్తి చేయలేని విద్యార్థులు ఉంటే వాటిని ఉపాధ్యాయులు దగ్గరుండి పూర్తి చేయించాలని పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థుల ఉపాధ్యాయుల మధ్యాహ్న భోజన నిర్వాహకుల ఆయాల హాజరు పట్టీలను, మధ్యాహ్నం భోజన రికార్డులను, సిసిఇ రిజిస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.కె.జాఫర్‌మోదీన్, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

గోపాల్ రెడ్డి సంతాప సభ

ప్రజాశక్తి-జలదంకి

సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సురే గోపాల్ రెడ్డి సంతాప సభ చినకాక గ్రామంలో బుధవారం నిరంహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి మాల్యాద్రి మాట్లాడుతూ చినక్రాక గ్రామంలో భూముల కోసం జరిగిన పోరాటంలో సురే గోపాల్ రెడ్డి ప్రముఖ పాత్ర వహించారని 'ఆయన సేవలను కొనియాడారు. గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్త వట్టికాల చంద్రయ్య, రైతు సంఘం జలదంకి మండలం కార్యదర్శి గడ్డం మాల్యాద్రి, మండలం రైతు అధ్యక్షులు వెంకటస్వామి తదితరులు మాట్లాడారు. సిపిఐ ఉదయగిరి నియోజకవర్గం కార్యదర్శి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉపాధి కూలీల జాబ్‌కార్డుకు ఆధార్ లింక్ చేయడంలో గ్రామ వాలంటీర్లు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. బుధవారం బిట్-1 సచివాలయం ఆవరణంలోని రైతుభరోసా కేంద్రంలో వాలంటీర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. అయినా నిర్లక్ష్యం వహిస్తే అట్టి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధిహామీ ఇన్‌ఛార్జి ఎపిఒ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది నారా యణ, మండల కో ఆర్డినేటర్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

పంటల నమోదు పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని కాశీనాయన ఆశ్రమం వద్ద ఉన్న పొలాలలో పంటల నమోదు కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఈ-క్రాప్ పంట నమోదులోని ఒక పంట నమోదైన తోట వెంకటయ్య సర్వే నంబర్‌ను జెడ్‌పి సిఇఒ చిరంజీవి పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి కె.కిషోర్ బాబు, ఎంపిడిఒ శ్రీనివాసులు, ఎంపిఇఒ ఎ.రేణుక, విఆర్ఒ లావణ్య పాల్గొన్నారు.



ట్రై సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం వికలాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. అంకభూపాలపురంకు చెందిన మంగి రమేష్, వలేటివారిపాలెం చదలవాడ రమేష్, అమ్మపాలెం కూచిపూడి బుజ్జమ్మలకు మంజూరయ్యాయి. వాటిని ఎంపిపి పొనుగోటి మౌనిక, జెడ్‌పిటిసి ఇంటూరి భారతి చేతల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి చొరవతో ప్రభుత్వం నుండి మండలానికి నాలుగు ట్రై సైకిళ్లు మంజూరు చేయించారని తెలిపారు. లబ్ధిదారులు ఎంఎల్‌ఎకు కృతజ్ఞతలు తెలిపారు. ఇన్‌ఛార్జి ఎంపిడిఒ శేషుబాబు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పిల్లలకు ఆర్థికసాయం


ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం తుపాన్ నగర్లో ఉన్న సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో సంస్థ గౌరవ సభ్యులు ఎం.అజిత్‌బాబు అధ్యక్షతన బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఇద్దరు లేదా ఒకరు లేని పిల్లలకు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం, పోస్టాఫీస్‌లో ప్రతినెలా రూ.1000 నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలను డాక్టర్ పి.శ్రీధర్ అందజేశారు. అలాగే డాక్టర్ పి.శ్రీధర్ - డాక్టర్ కె.ఝాన్సీ దంపతుల కుమారుడు జనిత్ పదవ పుట్టినరోజు వేడుకను పేద పిల్లల మధ్య ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర బ్యూటిషన్ కోర్స్ ట్రైనర్ భారతి, శిక్షణ మహిళలు పాల్గొన్నారు.

రోడ్డెక్కిన తెలుగు తమ్ముళ్లు



పహారా కాస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-కొండాపురం : మండలంలోని సాయిపేట పంచాయతీలో టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహం ప్రతిష్ట కార్యక్రమం వర్గ విభేదాలతో తెలుగు తమ్ముళ్లు రోడ్డెక్కారు. టిడిపి ఉదయగిరి ఇన్‌ఛార్జి మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకటరామారావు ప్రతిష్ఠ కార్యక్రమం ఫిబ్రవరి 9వ తేదీన ఖరారు చేశారు. అయితే ఆయనను వ్యతిరేకించే వర్గం మాజీ జెడ్‌పిటిసి దామా మహేశ్వరరావు, కె ప్రభాకర్, బొట్లగుంట హరిబాబు కొందరు అనుచరులు వచ్చి బుధవారమే విగ్రహ ప్రతిష్ట చేస్తామనడంతో ఈ వివాదం తలెత్తింది. దీంతో సాయిపేట పంచాయతీలో కుంకు మోహన్‌రావు వర్గం విభేదించి మాజీ ఎంఎల్‌ఎ టిడిపి నేతల చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ జరగాలనడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. రంగంలోకి వచ్చిన పోలీసులు ఎస్‌ఐ ఖాజావలి ఇరువర్గాలను సర్ది పెట్టారు. అంతేకాకుండా విగ్రహావిష్కరణకు ఎవరు పర్మిషన్ తెచ్చుకుంటే వాళ్లే చేయాలని కాదని ముందుకు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇరువర్గాలు చేసేదేమీ లేక వెను తిరగేసి వచ్చింది. ఇదిలా ఉంటే గురువారం ఉదయగిరి ఇన్‌చార్జ్ బొల్లినేని ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిపి తీరుతామని కుంకుమ మోహన్‌రావు వర్గం అంటున్నారు. అర్ధరాత్రి విగ్రహ ఆవిష్కరణ చేస్తామని అనడంతో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



గృహ నిర్మాణాలకు నీటివసతి కల్పించండి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

నెల్లూరుపాలెం పరిధిలో చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలకు నీటి వసతి కల్పించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం జగనన్న కాలనీలలో సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటివరకు స్లాబ్ వేసిన గృహాలు చాలా తక్కువని, కొంతమంది లబ్ధిదారులు బేస్‌మట్టం కూడా వేయడం లేదని కొంతమంది బేస్‌మట్టం వేసి కూడా ఆగిన దాఖలాలు ఉన్నాయని అయితే లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల సమాచారం మేరకు నిర్మాణం చేపట్టడానికి కనీస నీటివసతి కరువైందని వారు వాపోయా ఒక రూ.1,80,000 ప్రస్తుతం పెరిగిన రేట్లకు అనుగుణంగా అనుగుణంగా ఇళ్ల నిర్మాణం చేపట్టలేమని తెలిపారు.